క్లుప్తంగా

లెక్కల పరీక్షకు 11మంది గైర్హాజరు

పలమనేరు: పదో తరగతి పరీక్షల్లో భాగంగా సోమవారం నిర్వహించిన లెక్కల పరీక్షకు మండలంలోని ఏడు సెంటర్లలో 1,366మంది హాజరు కాగా 11మంది మాత్రం గైర్హాజరైనట్టు ఎంఈఓ బాలసుందరం తెలిపారు.

గంగవరంలో ఏడుగురు..

గంగవరం: మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన టెన్త్ లెక్కల పరీక్షకు 724మంది హాజరు, ఏడుగురు గైర్హాజరయ్యారని ఎంఈఓ 1, 2 వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు తెలిపారు.

ఎస్‌ఐగా ధనంజయరెడ్డి

పెద్దపంజాణి: పెద్దపంజాణి ఎస్‌ఐగా ఎస్.ధనంజయ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల పోలీసు బదిలీలలో భాగంగా ఇక్కడ ఎస్‌ఐగా పనిచేస్తున్న సహదేవిని చిత్తూరు పీసీఆర్‌కు, చిత్తూరు వీఆర్‌లో ఉన్న ధనంజయ రెడ్డిని పెద్దపంజాణికి బదిలీ చేశారు.

పుంగనూరు ఎస్‌ఐగా వెంకట్రమణ

పుంగనూరు: పుంగనూరు ఎస్‌ఐగా కేవీ.రమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

వైద్య శిబిరానికి స్పందన

బైరెడ్డిపల్లి: బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మహతి ఫౌండేషన్ స్థానిక పీహెచ్‌సీలో సోమవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరంలో 37 మందికి వైద్య పరీక్షలు చేశారు. క్యాన్సర్ లక్షణాల అనుమానితులకు తమ ఆస్పత్రిలో ఉచితంగా చికిత్స చేసి మందులు పంపిణీ చేస్తామని వైదేహి ఆస్పత్రి ప్రొఫెసర్ కిరణ్‌కుమార్ తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గంగజాతర

సదుం: పలు గ్రామాల్లో సోమవారం గంగజాతర వైభవంగా నిర్వహించారు. సదుంలో కుమ్మరుల ఇంటి నుంచి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చి నడివీధిలో ప్రతిష్ఠించి పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ప్రతిమను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

క్షయ నిర్మూలనే లక్ష్యం



సదుంలో..



రొంపిచెర్లలో..

పుంగనూరు/చౌడేపల్లి/సదుం/కల్లూరు (పులిచెర్ల)/రొంపిచెర్ల/వీ.కోట/గంగవరం/బైరెడ్డిపల్లి: క్షయ నిర్మూలనే లక్ష్యంగా అందరూ సమష్టి కృషి చేయాలని పలువురు వైద్యాధికారులు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని పుంగనూరు, చౌడేపల్లె, సదుం, కల్లూరు, రొంపిచెర్ల, గంగవరం, బైరెడ్డిపల్లె, వీ.కోట మండల కేంద్రాల్లో పీహెచ్‌సీ, సీహెచ్‌సీల వైద్యులు, వైద్యసిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ ఎడ్యుకేటర్లు, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు, గళ్ల పరీక్ష, వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వాస్పత్రుల్లో చేసే ఉచిత వైద్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ నిర్మూలనకు పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలలో వివిధ పీహెచ్‌సీల వైద్యాధికారులు మధుసూదన్, జయేష్‌బాబు, రంజిత, జశ్వంత్, రామాంజు, పవన్‌కుమార్, జానకి, దినేష్‌కుమార్ నాయక్, వినయ్, మురళి, కిరణ్, కల్పన, జ్ఞానేంద, ప్రమీల, హరిప్రసాద్, యువరాజ్, శ్రీనివాసులు, మల్లికార్జున్‌రెడ్డి, సీహెచ్‌ఓ కాంతమ్మ, ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, టీబీ సీనియర్ సూపర్‌వైజర్ సిద్ధార్థ, హెల్త్ ఎడ్యుకేటర్లు కాంతమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



చౌడేపల్లెలో నిర్వహిస్తున్న ర్యాలీ



గంగవరం పీహెచ్‌సీలో..



బైరెడ్డిపల్లె: తీర్థం పీహెచ్‌సీలో ర్యాలీ

రైతులకు అండగా ఉంటాం

వి.కోట: రైతులకు తామెప్పుడూ అండగా ఉంటామని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలో చెన్నై–బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే పనులలో భాగంగా పైపల్లె చెరువు నుంచి పత్రపల్లె, వి.కోట చెరువులకు లింక్ ఉన్న కాలువ వాగుని నేషనల్ హైవే అధికారులు మూసివేయడం, దీనిని ఆదివారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో సోమవారం ఇరిగేషన్ శాఖ ఏఈ వెంకట్ రమేష్ రికార్డులతో హాజరయ్యారు. సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని రైతులకు ప్రధాన ఆధారమైన చెరువు పెద్దవంకను పూడ్చివేతకు అడ్డుకట్ట వేయాలని అధికారులను జెడ్పీ చైర్మన్ ఆదేశించారు.

బోరు వేయించిన జెడ్పీ చైర్మన్

మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ నెల్లితిప్ప తాగునీటి సమస్యల పరిష్కారం నిమిత్తం సోమవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు జెడ్పీ నిధులతో బోరు వేయించారు. ఈ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి, వైస్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, కన్వీనర్ రాధాకృష్ణ, రెడ్డి, నాయకులు ఆనంద్‌రెడ్డి, లోకనాథ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న జెడ్పీ చైర్మన్

ఫాంటసీ ఫియస్టా కార్నివాల్

కుప్పం: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే పెద్ద ఎత్తున ఫాంటసీ ఫియస్టా కార్నివాల్‌ను భారీ ఎత్తున నిర్వహించినట్లు తమ విద్యాసంస్థలో నిర్వహించినట్టు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ బి.ఎం.దయానిధి తెలిపారు. 80మంది పాల్గొన్న మిస్ కుప్పం, మిస్టర్ కుప్పం పోటీల్లో మిస్టర్ కుప్పంగా కినర్వ్ వజ్ర, మిస్ కుప్పంగా ఫహేజా ఫర్వీన్ నిలిచారు. డ్రాయింగ్‌లో జి.కార్తికేయ, నంద సుక్రీత్, ఆరాధ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విజేతలుగా గెలుపొందారు. ఐడీపీఎస్ డైరెక్టర్ లోహిత కృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ అరుల్ రాజ్ బహుమతులు అందజేశారు.



బహుమతుల ప్రదానం

వేలంలో రూ.13.75 లక్షల ఆదాయం

చౌడేపల్లె: వేలం పాటల్లో దిగువపల్లె పంచాయతీకి రూ.13.75 లక్షల ఆదాయం సమకూరిందని ఈఓపీఆర్డీ కృష్ణవేణి తెలిపారు. సోమవారం దిగువపల్లె గ్రామ సచివాలయంలో బండ్లపై ఆర్చి నుంచి కొలింపల్లె క్రాసు వరకు చికెన్ షాపుల నిర్వహణ, ఐస్‌క్రీమ్ విక్రయం హక్కు లీజుకివ్వడంపై వేలం నిర్వహించారు. వేలంలో పాల్గొన్న 11 మందిలో చికెన్ షాపులకు సంబంధించి గంగాపురానికి చెందిన పి.సోముశేఖర్ రూ.12.05 లక్షలు, ఐస్‌క్రీమ్‌ల విక్రయానికి మణికంఠ రూ1,70,500 హెచ్చుపాటతో కైవసం చేసుకున్నట్టు చెప్పారు. పంచాయతీ సర్పంచ్ సోని, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

• వార్షికోత్సవం



రంగరాజన్‌ను సత్కరిస్తున్న నాగరాజు

కుప్పం రూరల్: బీసీఎన్ విద్యాసంస్థల నర్సింగ్ కాలేజీ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. సంస్థల చైర్మన్ బీసీ నాగరాజు నర్సింగ్ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అలాగే ముఖ్యఅతిథిగా డాక్టర్ బాబు రంగరాజన్ మాట్లాడారు. కళాశాల చైర్‌పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్, సీఈఓ సాగర్‌రాజ్, డిగ్రీ, నర్సింగ్ కాలేజీల ప్రిన్సిపాళ్లు సుధారాణి, విమల, విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరులో మఠం..

పలమనేరు: శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో మఠం 17వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా మొదలయ్యాయి. మఠం నిర్వాహకులు స్వచ్ఛ కార్మిక దంపతులను అందజేసి సన్మానించారు.

సీపీఎం ఆందోళన

పలమనేరు: పలమనేరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సీపీఎం నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ, స్థానిక 5,6,7 వార్డుల్లోని ఇందిరమ్మ కాలనీలో వీధులు సక్రమంగా లేవని, వీధుల్లో కనీసం మురుగు కాలువలు, వీధిలైట్లు కూడా లేవన్నారు. షికారీ కాలనీ, సిల్క్ ఫామ్‌లలో అంగన్‌వాడీ సెంటర్ లేక చిన్నపిల్లలను 4 కిలోమీటర్లలోని నాగమంగళానికి తీసుకెళ్లడం ఇబ్బందిగా ఉందన్నారు. అనంతరం సమస్యలపై కమిషనర్ రమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. పట్టణ సీపీఎం కార్యదర్శి గిరిధర్ గుప్తా, ఈశ్వర, రాజ, ఖైరున్నీసా పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

ఉత్తమ సేవలకు పురస్కారం

గంగవరం/సదుం: క్షయ నిర్మూలనకు చేసిన కృషి, ఉత్తమ సేవలకు గుర్తింపుగా సోమవారం గంగవరం వైద్యాధికారి శ్రీనివాసులు, పత్తికొండ పీహెచ్‌సీకి సంబంధించి ఏఎన్‌ఎం విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ హేమావతి, చెరుకువారిపల్లె పీహెచ్‌సీ హెచ్‌ఈఓ ఉదయ భాస్కర్, నడిగడ్డ సచివాలయ ఎంఎల్‌హెచ్‌పీ మనీషా పురస్కారాలు అందుకున్నారు. డీఎంహెచ్‌ఓ సుధారాణి, టీబీ, కుష్ఠు నివారణ అధికారి వెంకటప్రసాద్ చేతుల మీదుగా వీరు అవార్డులు పొందారు.



సదుం: పురస్కారం అందుకుంటున్న ఉదయభాస్కర్



రారండోయ్.. జాతర చూద్దాం

- నేడు, రేపు జాతర
- కళకళలాడుతున్న పుంగనూరు



టీషర్టులను పంపిణీ చేస్తున్న జమీందారు మల్లికార్జున రాయల్

పుంగనూరు: శ్రీసుగుటూరు గంగమ్మ జాతరకు పుంగనూరు ముస్తాబైంది. మంగళ, బుధవారాలలో జాతర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. జాతర సందర్భంగా పట్టణంలో రంగుల రాటాలు, దుకాణాల ఏర్పాటు, వివిధ ప్రాంతాల నుంచి జాతరకు బంధుమిత్రుల రాకతో సందడి నెలకొంది. మరోవైపు జాతర కోసం తోటి కులస్తులకు జమీందారు మల్లికార్జున రాయల్ టీ షర్టులను పంపిణీ చేశారు. పురుషులు స్త్రీల వేషధారణలో గెరిగెలు తీసుకొచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ.

శ్రీ సుగుటూరు గంగమ్మ చరిత్ర

పుంగనూరు జమీందారులు సుగుటూరు వంశస్తులు. వీరి పాలన పలమనేరు, సదుం, మదనపల్లె వరకు సాగింది. క్రీ.శ.600 నుంచి ఇటు కర్ణాటక, గుర్రంకొండ వరకు సుగుటూరు వంశస్తులు సుమారు 700 గ్రామాలను తమ పరిధిలో ఉంచుకుని పరిపాలన సాగించారు. సుగుటూరు వంశస్తులైన రణబైరేగౌడు తొలిసారి కర్ణాటకలోని సుగుటూరు ప్రాంతాన్ని పాలించారు. అక్కడి నుంచి పుంగనూరుకు వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా జమీందారుల కులదైవమైన సుగుటూరు గంగమ్మ జాతర జమీందారీల సాంప్రదాయ రీతిలో మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహిస్తారు.



పుంగనూరు ప్యాలెస్‌లో జాతర కోసం చేస్తున్న ఏర్పాట్లు



పుంగనూరు ప్యాలెస్‌లో అమ్మవారి గుడి

జాతర నాలుగుసార్లు జరగలేదు

కర్ణాటకలోని జంగమకోట సుగుటూరులో ప్రారంభమైన సుగుటూరు గంగమ్మజాతర అక్కడ 75 ఏళ్ల నిర్వహించారు. అనంతరం బైల్ సుగుటూరులో 150 ఏళ్ల, పుంగనూరులో 563 సార్లు జాతర నిర్వహించారు. టిప్పు సుల్తాన్ పాలనలో రెండుసార్లు, జాతర సమయంలో ఒక జమీందారు యుద్ధంలో వీరస్వర్గం పొందడం, మరొకసారి పుంగనూరులో ప్లేగు వ్యాధి వ్యాపించడంతో జాతర నిర్వహించలేదని తెలుస్తోంది.